18వ సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,10 మార్చి 2025


## కాకినాడలో ఈ నెల 10న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



కాకినాడ,మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 10న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహిం చడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్య క్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగేప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.అర్జీదారులుఈవిషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# అయ్యో..వర్మ!

- పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు దక్కని ఎమ్మెల్సీ
- గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గెలుపు కోసం పనిచేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ
- ఈసారి తప్పకుండా ఎమ్మెల్సీ వస్తుందంటూ సంబరపడిన వర్మ అనుచరులు
- చివరి నిమిషంలో వర్మకు షాక్ ఇచ్చిన అధిష్టానం

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే,టిడిపి అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్ వర్మకు ఎమ్మెల్సీ ఖాయమంటూ జరిగిన ప్రచారానికి తెరపడింది.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ గడువు నేటిసాయంత్రం అనగా ది.10 మార్చి 2025 ముగియ నుండడంతో...టిడిపి అధిష్టానం తమ అభ్యర్థులను ప్రకటించింది. ఎమ్మెల్యే కోటాలో 5ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా... ఇప్పటికే జనసేన నుండి మెగా బ్రదర్ నాగబాబు నామినేషన్ వేశారు. కూటమి పార్టీలలో ఉన్న బిజెపికి మరొక సీటు కేటాయించగా.. మిగిలిన మూడు స్థానాలకు టిడిపి తమఅభ్యర్థులను ప్రకటిం చింది. కావలి గ్రీష్మ, బీటి నాయుడు, బీద రవిచంద్ర పేర్లను ఖరారు చేసింది. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తమ నాయకుడికి ఈసారి తప్పకుండా ఎమ్మెల్సీ వరిస్తుందంటూ...



సంబరపడిన వర్మఅనుచరులకునిరాశఎదుర యింది. ఈసారి వర్మకు ఎమ్మెల్సీ పక్కాఅంటూ...పలు పత్రికలు,చానళ్లలో

- తరువాయి 2లో..

### ప్రజలు స్థానికంగా ఉన్న అధికారులకి

# అర్జీలను అందచేయాలి

**మార్చి 10వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్..కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఎన్నికల కోడ్ ఎత్తివేయడం జరిగినా దృష్ట్యా గతంలో నిర్వహించే విధానంలో ఇకపై ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యయ ప్రయాసలు కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని, క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండే డివిజన్ మండల స్థాయి అధికారులకు మీఅర్జీలు పరిష్కారం కోసంఅందజేయాలన్నారు. రాజమహేంద్ర వరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరుకావాలని ఆదేశించారు.ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్‌లో స్వీకరిస్తామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రెవెన్యూ, మునిసిపల్, మండల స్థాయిలో అర్జీలను క్షేత్ర



స్థాయిలోని కార్యాలయాల్లో ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు.

### విద్యార్థిని మృతి ఘటనపై

## హ్యూమన్ రైట్స్‌కు ఫిర్యాదు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం పరిధిలోని వాడపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో గిరిజన విద్యార్థి అనుమానాస్పద మృతిఘటనపై హ్యూమన్ రైట్స్ ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రంపచోడవరం నియోజకవర్గం కన్వీనర్ పండా రామకృష్ణ దొర ఆదివారంపేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గిరిజన బాలిక ఆత్మహత్య చేసుకునే పరిస్థితులకు దారితీయడం విచారకరమన్నారు. రంపచోడవరం మండలం వాడపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న అశ్విని అనే గిరిజన విద్యార్థిని పాఠశాల తరగతిగదిలోనే ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరగాలని రామకృష్ణ డిమాండ్ చేసారు.మృతిచెందిన బాలిక కుటుంబా నికి రూ.20లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో పరిస్థితులు రోజురోజుకీ దిగజారుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలలో సీసీ కెమెరాలు ఉన్నా ఇప్పుడు పనిచేయకపోవడం, వాటి గురించి పట్టించుకోకపోవడం చూస్తుంటే

- తరువాయి 2లో..

### జనసేన 12 ఆవిర్భావ సభను

# విజయవంతం చేయాలి

**కౌడ ఛైర్మన్ తుమ్మల బాబు**

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఆవిర్భావ సన్నాహక సమావేశం పెద్దాపురం పట్టణం రాజుగారి వీధిలో ఉన్న మట్టే ఆదినారాయణ నాగమణి ఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి విశిష్ట అతిథులు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పెద్దాపురం నియోజకవర్గ అబ్జర్వర్లు గడసాల అప్పారావు, కిరణ్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ నియోజకవర్గ నుంచి పెద్ద ఎత్తున పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామానికి బయలుదేరి 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి జనసేన కార్యకర్తలు బొట్టుపెట్టి పిలిచి ఆహ్వాన పత్రికలు అందించి ఈసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఆహ్వాన పత్రిక పోస్టర్ను హాలో పెద్దాపురం పిఠాపురం పోస్టర్ను ఆవిష్కరిం చారు. ఈకార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పిట్ట జానకి రామయ్య కంచుమర్తి రాజన్న, ఉభయ గోదావరి జిల్లాలో ఎన్నికలకు కన్వీనర్ కొప్పిరెడ్డి నాగబాబు, పెద్దాపురం పట్టణ అధ్యక్షులు పోలమరిశెట్టి సత్తిబాబు,యువత అధ్యక్షులుతమనారా లక్ష్మణ్ దివాకర్,గౌరవఅధ్యక్షులు కటారి శ్రీనివాస రావు, సామర్లకోట మండలం యువతఅధ్యక్షులు మలిరెడ్డి బుచ్చిరాజు, పెంకే వెంకట లక్ష్మి, జనసేన వీరమహిళలు,జనసేన కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీకి జిల్లా టీమ్‌ల ఎంపిక



సామర్లకోట, మేజర్‌న్యూస్ : ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు ఉమ్మడి కడప జిల్లా పులివెందులలో జరగనున్న 34వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి బాలుర, బాలికల కబడ్డీ టీంల ఎంపిక కార్యక్రమం ఆదివారం సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగింది. సాయంత్రం వరకు జరిగిన ఎంపిక కార్యక్రమంలో బాలుర టీం లో 12 మందిని, బాలికల టీం లో 12 మందిని క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఈ ఎంపిక కార్యక్రమంలో ప్రో కబడ్డీ తెలుగు రాష్ట్రాల రెఫరీ భోగిళ్ళ మురళి కుమార్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బదుగు శ్రీకాంత్, కోశాధికారి నిమ్మకాయల కిరణ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామ కృష్ణ, రిటైర్ వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం,వ్యాయామ ఉపాధ్యాయులు పోలరాజు, తెదేపా పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**-బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ నుండి నలుగురు విద్యార్థుల ఎంపిక**

రాష్ట్ర స్థాయి ఎంపిక కాబడ్డ 12 మంది బాలుర లో స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ నుండి 4 గురు విద్యార్థులు సీహెచ్ నగా కార్తీకరెడ్డి , కె అభిరామ్, కే.ప్రవీణ్ కుమార్, ఎం మనోజ్ లు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠంలు హర్షం వ్యక్తం చేశారు.

# అయ్యో..వర్మ !

**మొదటిపేజీ తరువాయి**

సైతం పలు కథనాలు వెలువడ్డాయి. కానీ చివరి నిమిషం వరకు ఎదురు చూసిన మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి వర్మకు ఆశాభంగంతప్పలేదు. పిఠాపురం నియోజ వర్గంలో బాగా పట్టున్న, మాస్ ఇమేజ్ ఉన్న లీడర్‌గా వర్మకు పేరుంది. గత ఎన్నికల్లో కూటమి పార్టీల పొత్తులో భాగంగా సీటు దక్కకపోవడంతో ఆయన అభిమానులుఅనుచరులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. కానీ పొత్తుధర్మాన్ని పాటించి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ గెలుపు కోసం పనిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ఎమ్మెల్సీగా ఉంటారని పార్టీఅధినేత నుండి హామీలభించడంతో...అప్పటినుండిఎమ్మెల్సీపదవికోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పుడుఎమ్మెల్సీ స్థానాలు భర్తీ జరుగుతున్నా..ఈసారి ఖాయమంటూ అనుచరులు సంబరపడుతున్నారు. కానీ చివరి నిమిషంలో దక్కకపోవడంతో ఢీలా పడుతున్నారు. ఈసారైనా.. తమ నాయకుడికి సముచిత స్థానం కల్పించాలని అభిమానులు,పిఠాపురం టిడిపి నాయకులు కోరుకుంటున్నారు.

## విద్యార్థిని మృతి ఘటనపై

# హ్యూమన్ రైట్స్‌కు ఫిర్యాదు

**మొదటిపేజీ తరువాయి**

హెచ్‌ఎం,సంబంధిత అధికారులు నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న గిరిజన బాలికఅర్థాంతరంగా మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన బాలికలకు సంబంధించి అనేకసంఘటనలు జరుగుతున్నా అధికారుల్లో మార్పు రాకపోవడం శోచనీయమన్నారు. ఆదివారిపై రోజురోజుకి అఘాయిత్యాలు పెరిగిపోతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇలాంటి పరిస్థితుల్లో ఐటీడీఏ పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడిపోరాడుతుందన్నారు.ఈ విషయంపై హ్యూమన్ రైట్స్‌కు వెళ్లడంతో పాటు, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**- డాక్టర్ చంద్ర కిరణ్, డాక్టర్ జ్యోతిర్మయి అందించిన సేవలు అభినందనీయం**
**- మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం**




**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** కిర్లంపూడి గ్రామంలో డాక్టర్ బి.చంద్ర కిరణ్ బాబు, డాక్టర్ జ్యోతిర్మయి నిర్మించిన నూతన ఆదర్శ ఆసుపత్రి ను మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం దంపతులు, వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు దంపతులు కాకి నాడ ప్రముఖ వైద్యులు డాక్టర్ జవహర్ దంపతులు, డాక్టర్ విజయ్ కుమార్ ప్రారంబి .ంచారు.చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ముద్రగడ పద్మనాభం అన్నారు.చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు డాక్టర్ చంద్ర కిరణ్, డాక్టర్ జ్యోతిర్మయి అందించిన సేవలు అభినందనీయని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పేర్కొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ బాలికకు ఆర్థిక సహాయం అందించిన పెరవలి ఎస్ఐ వెంకటేశ్వరావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి గ్రామానికి చెందిన కళ్యాణి వరలక్ష్మి యొక్క ఐదు సంవత్సరాలు వయసు గల కుమార్తె మౌనికకి ప్రమాదవశాత్తు కాలిన గాయాలు అయిన విషయం తెలుసుకున్న పెరవలి ఎస్ఐ ఎం వెంకటేశ్వరరావు మార్చి 9వ తేదీ ఆదివారం సదరు బాలిక తల్లిని పిలిచి వైద్య ఖర్చుల నిమిత్తం రు.5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మానవత్వంతో ఎస్సై ఎం వెంకటేశ్వరావు చేసిన సాయాన్ని గ్రామస్తులు ప్రతి ఒక్కరూ అభినందించారు.

# నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలు 10.03.2025వ తేదీ సోమవారం జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్‌కు ఫోన్లో ద్వారా వచ్చే సమస్యలను నమోదు చేసుకుంటారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో నేరుగా నగర ప్రజలు అందించే సమస్యల అర్జీలను నగరపాలక సంస్థ కమిషనర్ భావన, స్వీకరించనున్నారు. నగర ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న ఆశాజ్యోతి



**పెరవలి,మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో కానూరు టీబీ యూనిట్ ఎస్ టి ఎస్ గా విధులు నిర్వహిస్తూ కళిసావా కార్యక్రమాలు చేస్తున్న ప్రముఖ సామాజికవేత్త వి.ఆశాజ్యోతి జాతీయ స్థాయిలో ఉమెన్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు-2025 పేరుతో నారీరత్న అవార్డును అందజేశారు.శ్రీశ్రీ కళావేదిక వ్యవస్థాపకులు కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయవాడ మహిళా పోలీసు స్టేషన్ ఏసీపీ కె.లతకుమారి, సీఐ రమణమ్మ, రాష్ట్ర బీజేపీ మహిళా కార్యదర్శి నర్సిపల్లి హారిక చేతుల మీదుగా ఈఅవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతిని పలువురు అభినందించారు.

# కో కో గింజలు చోరీపై కేసు నమోదు

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** కో కో గింజలు చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు. జంగారెడ్డిగూడెం గూడెంకి చెందిన గోరింటరామవర్మకు టినరసాపురం మండలంలోని సింగరాయ పాలెంలో పామాయిల్ కోకో తోట వుంది. ఆయన ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 3గంటల సమయంలో 35వేల రూపాయలు విలువ చేసే 175కేజీలు కో కో గింజలు ఆరబెట్టిన తరువాత గుట్టగా పోసి ఇంటికి వెళ్ళి 8వ తేదీ ఉదయం 7.30 గంటలకు వచ్చారు. అక్కడ పరిశీలించగా కో కో గింజలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# మే నెల నుంచి సూపర్ సిక్స్ పథకాల అమలు

**- రూ.11.62 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మే నెల నుంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.11.62 లక్షల చెక్కులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శాంతినగర్‌లోని తన కార్యాలయంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో చికిత్స చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని ఎంపీ ఆరోపించారు. వైఎస్ ఆర్సిపి పాలనలో మిగిల్చిన గాయాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని ఎంపీ తెలిపారు.

## వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా మురళీకృష్ణ

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** వైయస్సార్‌పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రక్షాళన కార్యక్రమం చేపట్టింది. అంకితభావం,క్రమశిక్షణ, విధేయత కలిగిన వ్యక్తులను పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులుగా నియమిస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవల వరకు వైసీపీ మండల అధ్యక్షులుగా పనిచేసిన వైయస్ పాలెం పంచాయతీకి చెందిన దొంగ మురళి కృష్ణను బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా పార్టీ ఆదేశాలు అనుసరించి అంకితభావంతో పని చేయటంతో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేయవలసిందిగా ఆదేశిస్తూ ఈ పదవిని కట్టబెట్టినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీ పైన వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన ఎంతో విధేయతతో ఉండే మురళీకృష్ణ కు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి రావడం ఆ పార్టీలోని అనేకమంది ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయన సూర్యప్రతినిధులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన పదవికి నూరు శాతం న్యాయం చేస్తానని అన్నారు.

# ప్రజా పోరాటంలోనే నిరంతరం కమ్యూనిస్టులు



## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అమర వీరుల స్ఫూర్తితో నిరంతరం ప్రజాసేవ చేస్తే ప్రజలు కమ్యూనిస్టులను తప్పనిసరిగా ఆదరిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం కాకినాడ అన్నదాన సమాజంలో "నవ సమాజం కోసం" పుస్తకావిష్కరణ సభ సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వి శ్రీనివాసరావు ముఖ్యవక్తగా ప్రసంగించారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అంటే ఆ కాలంలో ప్రజాపోరాటాల చరిత్రే అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో స్వాతంత్రోద్యమ కాలంలోనే కమ్యూనిస్టు బీజాలు పడ్డాయన్నారు. ఆనాడు కాకినాడ అన్నదాన సమాజంలో రహస్యంగా పార్టీ ఏర్పడిందన్నారు. 1934-1964 మధ్య జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాలను వివరిస్తూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జీ "నవ సమాజం కోసం" పేరుతో పుస్తకం రచించడం అభినందనీయమన్నారు. కమ్యూనిజం అంతరించిపోయిందని ప్రచారం జరిగిన అమెరికాలోనే కమ్యూనిస్టుల పేరు వింటేనే అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉలిక్కి పడుతున్నారని తెలిపారు. ప్రపంచంలో దేశంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ప్రజలు ఎర్రజెండా వైపు చూస్తారని, అమరుల స్ఫూర్తితో ప్రజల నుండి నేర్చుకుని ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు.

డాక్టర్ చెలికాని స్టాలిన్,పి చిరంజీవినీ కుమారిలతో పాటు సిపిఐ నాయకులు తాటిపాక మధు, బోడకొండ, కె.సత్తిబాబు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, లిబరేషన్ నాయకులు గొడుగు సత్యనారాయణ, చిన్నబిల్లి నాగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) నాయకులు నాగరాజు, కొండ దుర్గారావు, సిపిఎం తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్ తదితరులు మాట్లాడారు. ఎన్నో కమ్యూనిస్టు చారిత్రక ఘట్టాలను సేకరించి పుస్తకాన్ని ప్రచురించిన శేషబాబ్జీ కృషిని అభినందించారు. సభా ప్రాంగణంలో అమరుల ఫోటోలతో పాటు వారి గురించి క్లుప్తంగా తెలియచేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సభకు ముందుగా అమరులకు నివాళులు అర్పించారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావుతో పాటు రచయిత దువ్వ శేషబాబ్జీ, జిల్లా కమిటీ సభ్యులు జి.బేబిరాణి, కెఎస్ శ్రీనివాస్, సిహెచ్ రమణి, సిహెచ్ రాజ్ కుమార్, నీలపాల సూరిబాబు, నగర కమిటీ సభ్యులు కె సత్తిరాజు, మలక వెంకటరమణ, దుంపల ప్రసాద్, కె.నాగ జ్యోతి, సిహెచ్ వేణు, డి.క్రాంతి కుమార్, చంద్రావతి, చంద్రమళ్ళ పద్మ, రాజా, అప్పారెడ్డి, అజయ్, చిన్న, సింహాచలం, రొంగల ఈశ్వరరావు, పద్మ, రాణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా, ఎం.రాజశేఖర్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

## బీసి/ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా గుత్తుల వీరబ్రహ్మాం

**అన్నవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసీ/ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గుత్తుల వీరబ్రహ్మాం ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఆదివారం నాడు అన్నవరంలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షునిగా గుత్తుల వీరబ్రహ్మాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి బీసీ ఓబీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.పి.ఆర్.విటల్ కుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా చొల్లంగి శ్రీధర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా బిసి, ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామానుజన్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంటి రాధాకృష్ణ, ఆర్థిక కార్యదర్శి వాసంశెట్టి కామేశ్వరరావు, కాకినాడ నగర అధ్యక్షులు చోడే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంగాడి రాజసింహ వర్మ, ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఆదిత్య విద్యార్థినుల సేవాకార్యక్రమం







కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తమ కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరచి, మొక్కలు నాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని అన్నారు. ప్రతీ ఆదివారం మహిళా కళాశాల విద్యార్థినులు సమాజం కోసం సమయాన్ని కేటాయించి సేవలు చేయడం అభినందనీయం అని అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ చెట్లు పరిరక్షణ, శుభ్రత మీద దృష్టి సారించడం తప్పక అవసరమని అభిప్రాయపడ్డారు. తమ కళాశాల ఎల్లప్పుడూ పర్యావరణహితంగా పచ్చదనంతో ఉంటుందని అన్నారు. పరిశుభ్రతకే పెద్దపీట వేస్తామని ఆమె తెలిపారు. కళాశాల వైస్. ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యానికి గురవుతున్న పొడి చెత్తని సరియైన విధంగా రీసైకిలింగ్ కి పంపించడం ద్వారా వ్యర్థాలను తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో అడిషనల్ డిస్టిక్ జడ్జ్ నరేష్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని ఆదివారం అడిషనల్ డిస్టిక్ జడ్జ్ అమలాపురం వి.నరేష్ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పిల్లి సూర్యప్రకాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం శివారు యల్లం పంపు గ్రామంలో నూతనంగా శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ శ్రీ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐదు వేల మందికి భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఐడిసి మాజీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, కే.గంగవరం ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, శెట్టిబలిజ సంఘం నాయకులు నరాల ఏడుకొండలు, సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి, ఎంపీటీసీ కనితి వెంకటేశ్వరి, ఎక్స్ ఎంపీపీ పెట్టా శ్రీనివాస్, బత్తుల అప్పారావు మరియు శ్రీ కోదండ రామాలయం కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 113 కేసులు పరిష్కారం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 113 కేసులు పరిష్కరించినట్లు రంపచోడవరం జెఎఫ్‌సి మేజిస్ట్రేట్, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.బాబు తెలియజేశారు. మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో రంపచోడవరంలో ఈనెల 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రంపచోడవరం కోర్టు పరిధిలో క్రిమినల్ కేసులు-7, ఎక్సైజ్ కేసులు-72, బి.యస్.యన్.యల్ పి.యల్.సి.లు-1 మొత్తం - 80 కేసులు పరిష్కారం చేసి, నగదు రూ.3,75,640లు వసూలు చేసినట్టు తెలిపారు. అలాగే అడ్డతీగల కోర్టు పరిధిలో ఎక్సైజ్ కేసులు-30, క్రిమినల్ కేసులు-1, యమ్.సి-1, డి.వి.సి-1 మొత్తం 33 కేసులు పరిష్కారం చేసి నగదు రూ.1,24,650లు వసూలు చేసినట్టు మేజిస్ట్రేట్ బాబు తెలిపారు. రాజీ చేసేందుకు అవకాశం ఉన్న కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం చేసామని జె.ఎఫ్. సి మేజిస్ట్రేట్, మండల న్యాయసేవాదికార సంస్థ చైర్మన్ బాబు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఎ.పి.పి. పూనెం రవి, ఎ.ఆర్.ఆర్.భగవాన్, కె.శ్రీధర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మతో దేశ విదేశాలలో స్కూటర్‌పై ఆధ్యాత్మిక యాత్ర







కాకినాడ,మేజర్‌న్యూస్ : తల్లిపై ప్రేమతో దేశవ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాలను తల్లితో కలిసి దర్శించుకుంటూ సుమారు 92 వేల ఐదువందల కిలోమీటర్లు యాత్రను విజయవంతంగా పూర్తిచేసిన కర్ణాటక రాష్ట్రం మైసూర్‌కు చెందిన కృష్ణకుమార్ తాను ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో అధికారిగా బాధ్యతలను నిర్వహిస్తూ ఉండేవాడిని, అయితే తండ్రి మరణానంతరం తల్లి వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని గౌరవిస్తూ పదవికి స్వచ్ఛంద రాజీనామా చేసి తండ్రి అందజేసిన స్కూటర్‌పైనే "మాతృ సేవ సంకల్ప యాత్ర" పేరిట ఆధ్యాత్మిక పర్యటనను 2018 జనవరి 16న మైసూర్లో ప్రారంభించానని చెప్పారు. కాకినాడ నగరంలో రెండు రోజులపాటు పర్యటించారు.తండ్రి అనారోగ్య రీత్యా మరణించడం, పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలన్న కోరికను తల్లి వ్యక్తం చేయడం వెరసి గత ఆరు సంవత్సరాలుగా అభినవశ్రవణుడిగా దేశవ్యాప్తంగాఉన్న పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడమే కాక భూటాన్, మయన్మార్, నేపాల్ వంటి దేశాలలో కూడా పర్యటించి అక్కడ ప్రముఖ దేవాలయాలను దర్శించుకున్నానని చెప్పారు.అమ్మే ప్రత్యక్ష దైవమని ఆమెతో కలిసి సుమారు 92,500 కిలోమీటర్లు తీర్థయాత్రలు చేయడం గొప్ప విషయమే కాక 25 సంవత్సరాల క్రితం తండ్రి కొనిచ్చిన చేతక్ స్కూటర్‌పైనే ఈ యాత్రలు చేయడం మరొక విశేషం. స్కూటర్నే తండ్రిగా భావించి తల్లితో కలిసి యాత్రలు చేయడంతో తీర్థక్షేత్రాలకు పర్యటించడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. స్థానిక రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకుని అక్కడే విశ్రాంతి తీసుకున్నారు. తల్లి రత్నమ్మతో కలిసి ఇప్పటివరకు దక్షిణాది రాష్ట్రాలలో ఉన్న పుణ్యక్షేత్రాలను ఆధ్యాత్మిక స్థలాలను దర్శించుకోవడమే కాక పంచరామాలను దర్శించుకున్నాను అని ఆయన చెప్పారు. ఆదివారం కాకినాడ నుండి పూరి క్షేత్రానికి వెళుతున్న సందర్భంగా కృష్ణ కుమార్‌ని రాఘవేంద్ర బృందావన సేవా సమితి కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్ర భట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ కలకత్తా వరకు ఈ పర్యటన పూర్తి చేయదలిచానని ఆయన చెప్పారు. తల్లితో కలిసి ఈ ఆధ్యాత్మిక యాత్ర చేయడం కొత్త అనుభూతిని ఇచ్చిందని, అమ్మకు మించిన దైవం లేదన్నది వేదవచనమని, తన నిజ జీవితంలో నిజం చేస్తూ అమ్మ కోరికను గౌరవిస్తూ తండ్రి ఇచ్చిన స్కూటర్ పైనే అన్ని ఆలయాలను చూపిస్తున్నానని చెప్పారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, పుదుచ్చేరి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో ఉన్న పుణ్య ప్రదేశాలు, ప్రముఖ ఆలయాలను ఇప్పటివరకు దర్శించుకోవడం జరిగిందని చెప్పారు. తన తల్లి వయస్సు 73 సంవత్సరాలని, ఇంత వృద్ధాప్యంలోనూ పుణ్యక్షేత్రాలు దర్శించుకోవడం పట్ల ఆమె వ్యక్తం చేస్తున్న ఆనందానికి అవధులు లేవని కృష్ణ కుమార్ చెప్పారు. పలు ప్రాంతాలలో మంచి ఆదరణ లభించడమే కాక తమ యాత్రల పట్ల, తల్లిదండ్రుల పట్ల ఉన్న భక్తి భావాన్ని చాటుకోవడానికి ఇంతటి కష్టతరమైన స్కూటర్ యాత్ర చేయడం పట్ల అందరూ అభినందిస్తూ ఉంటే పుత్రునిగా తన జన్మ ధన్యమైనట్లుగా భావిస్తున్నానని కృష్ణకుమార్ చెప్పారు. తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమనే వేదవచనాన్ని తన జీవితంలో ఆచరణలోకి తీసుకురావడానికి భగవంతుడు కల్పించిన అవకాశంగా భావిస్తున్నానని కృతజ్ఞతాపూర్వకంగా ఆయన ప్రకటించారు. కృష్ణ కుమార్‌ని శ్రీ రాఘవేంద్ర బృందావన సేవా సమితి సభ్యులైన భగీరథశర్మ, పద్మనాభ, వెంకటేష్, కే.రాఘవేంద్ర, రాజేశ్వరి, కుసుమ, యశోద, యాతగిరి పరశురామ్, మద్వేష్ తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో 'జాతీయ కృత్రిమ దంతాల దినోత్సవం'




కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీ సత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో జాతీయ కృత్రిమ దంతాల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూ కృత్రిమ దంతాలు అనేవి కోల్పోయిన దంతాలను భర్తీ చేయడానికి వాడతారని, వృద్ధాప్యం, చిగుళ్ల వ్యాధి, గాయం లేదా ఇతర కారణాల వల్ల దంతాలు కోల్పోయిన వ్యక్తులకు ఇవి గొప్ప పరిష్కార మార్గమని తెలిపారు. ఒక వ్యక్తి యొక్క సహజ దంతాలన్నీ లేనప్పుడు పూర్తి దంతాలను ఉపయోగిస్తారని, ఈ దంతాలు చిగుళ్ల రంగుకు అనుసంధానించబడిన కృత్రిమ దంతాల పూర్తి సెట్‌ను కలిగి ఉంటాయని తెలిపారు. పాక్షిక దంతాలు మీ చిరునవ్వు రూపాన్ని మెరుగుపరుస్తాయని అన్నారు. ఇంప్లాంట్-సపోర్టెడ్ డెంచర్లు కొన్ని లేదా అన్ని దంతాలను కోల్పోయిన వ్యక్తులకు శాశ్వత పరిష్కారం అని, ఈ డెంచర్లు దవడ ఎముకలో శస్త్రచికిత్స ద్వారా ఉంచబడి డెంటల్ ఇంప్లాంట్లకు జతచేయబడతాయని, ఇంప్లాంట్-సపోర్టెడ్ డెంచర్లు సాంప్రదాయ డెంచర్ల కంటే మరింత స్థిరమైన మరియు సురక్షితమైన ఫిట్‌ను అందిస్తాయి మరియు అవి దవడలోని ఎముకను సంరక్షించడంలో సహాయపడతాయని తెలిపారు.

డా. రఘురామ్ మాట్లాడుతూ తక్షణ దంతాలు అనేవి సహజ దంతాలు తొలగించబడిన వెంటనే ఉంచబడే తాత్కాలిక దంతాలని, ఈ దంతాలు రోగికి వారి చిగుళ్ళు నయం అయ్యే వరకు దంతాలు కలిగి ఉండటానికి అనుమతిస్తాయి మరియు వారు తమ శాశ్వత దంతాలు తయారు చేయబడే వరకు వేచి ఉంటారని అన్నారు.

దంతాలు సరిగ్గా తినడానికి మరియు మాట్లాడే సామర్థ్యాన్ని పునరుద్ధరించగలవని మరియు తదుపరి దంత సమస్యలను నివారించగలవని, మీకు దంతాలు లేకుంటే, మీ నిర్దిష్ట అవసరాలకు ఉత్తమమైన దంతాల రకాన్ని నిర్ణయించడానికి దంత వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.సిరాజ్, డా.శ్రీవల్లి, ప్రజలు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇస్కాన్ మందిరంలో వ్యక్తిత్వ వికాస తరగతులు




**- భగవద్గీత రాతను మారుస్తుంది**

**- శ్రీ అనంత శేష దాసు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం విద్యార్థులకు కాకినాడ ఇస్కాన్ మందిరంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా కాకినాడ ఇస్కాన్ మందిరంలో మొక్కలు నాటారు. మందరం పరిసరాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు కాకినాడ ఇస్కాన్ మందిరం నిర్వాహకులు శ్రీ అనంత శేషదాసు ప్రభు జీ వారిచే భగవద్గీత ఆధారంగా వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుజీ మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యసాధనకు, మానసిక ప్రశాంతతకు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచడానికి, మంచి నడవడికి, పరిస్థితులను ఎదుర్కొనే దృఢత్వాకి భగవద్గీత పఠనం తప్పనిసరి అని అన్నారు. భగవద్గీత ను రోజు అధ్యయనం చేస్తే ఉన్నత స్థితి కలుగుతుందని అన్నారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఫ్రీ ఫ్లెక్స్ సిటీ ఉత్తర్వులు అమలు కావడం లేదు

**- పౌరసంక్షేమసంఘం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన దృష్ట్యా కాకినాడ నగరంలో ఫ్లెక్స్ బోర్డులు విచ్చలవిడిగా ఏర్పడుతున్నాయని వీటిని కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం వెంటనే తొలగించాలని పౌరసంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఫ్రీ ఫ్లెక్స్ సిటీ రహదారుల్లో భానుగుడి నుండి నూకాలమ్మ గుడి మీదుగా కలెక్టరేట్ వరకు.. మెయిన్ రోడ్ సినిమా రోడ్ దేవాలయం వీధి రహదారుల్లో ఫ్లెక్స్ బోర్డులు విపరీతంగా వుండడం శోచనీయమన్నారు. టుటౌన్ ఓవర్ బ్రిడ్జి పై సంపూర్ణ శిథిలావస్థలో వున్న రైలింగ్ స్తంభాలకు నిలువెత్తు ఫ్లెక్స్ బోర్డులు కట్టించడం అత్యంత దురదృష్టకరమన్నారు. కాకినాడ కమీషనర్ తగు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరిమానాలు, కేసులు నమోదు లేకపోవడం వలన ఫ్రీ ఫ్లెక్స్ సిటీ ఉత్తర్వులను కూటమి ప్రభుత్వ పాలక శ్రేణులు కూడా లెక్కచేయడం లేదన్నారు. స్మార్ట్ సిటీ అంటే ప్రభుత్వ దేవాలయాల వద్ద విద్యుత్ స్తంభాలకు ఇష్టారాజ్యంగా ఫ్లెక్స్ బోర్డులు కట్టుకోవడమే నన్నట్టుగా భావిస్తున్నారన్నారు.

కార్పోరేషన్ ఆర్థిక మాంద్యం వలన నగరంలో 60శాతం విద్యుత్ దీపాలు వెలగని దుస్థితి వుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా నగర పార్కుల్లో కొలువైన షటిల్, బ్యాడ్మింటన్, వాలీబాల్ కోర్టుల వద్ద తప్ప జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల వద్ద ఏ ఒక్క ఫ్లడ్ లైట్లు వెలగడం లేదన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి




కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు.కాకినాడ రూరల్ నియోజకవర్గం 2వ డివిజన్ పరిధి తోట సుబ్బారావునగర్ లోగల పాలిక రెసిడెన్సీలో కూటమి నాయకురాలు దుగ్గాడ కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి దుర్గాడ కుమారి అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ. కర్రి పద్మశ్రీ ముఖ్యఅతిథిగాను మాజీ ఎమ్మెల్సీ పిల్లి అనంతలక్ష్మి విశిష్ట అతిథిగాను, సివిల్ సప్లైయిస్ స్టేట్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, కార్పోరేషన్ టి.పి.ఆర్.ఓ. శైలజ, మెప్మా ఆఫీసర్ మంగాదేవి, డ్వాక్రా సంఘాల సి.ఒ. నగ్మాలు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకుని మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో భాగంగా అతిధులు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ పిమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, స్టేట్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, మహిళా నాయకురాలు కాదా సరోజని, ప్రశాంతి, పలివెల గాయత్రి, కందాళ్ళ గంగా భవానీ, సి.ఒ. నగ్మాలను శాలువాలు కప్పి, పుష్పగుచ్చం అందించి, జ్ఞాపికలను బహుకరించి ఘనంగా సత్కరించారు. అదే విదంగా యానిమేటర్లు సి.ఒ. నగ్మాకు శీమంతం చేసి స్వీట్స్, చీరలు, పసుపు కుంకుమ, గాజులు, ఫ్రూట్స్ ఇచ్చి సత్కరించారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన దుగ్గాడ కుమారిని సభ్యులు అంత కలిసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ముంజులూరి అనంతలక్ష్మి, వంకా వరలక్ష్మి, కుసుమ కుమారి, పెద్ద సంఖ్యలో మహిళలు, డ్వాక్రా సంఘాల యానిమేటర్లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన యాంకర్ కాకినాడ పిల్ల శ్రీదేవిని నిర్వహకులు సత్కరించారు.

# వ్యాయామంతో ఆరోగ్యవంతమైన జీవితం




**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రతిరోజు సమతుల ఆహారాన్ని తీసుకుంటూ, వ్యాయామం చేస్తూ, మానసికంగా ఉత్సాహంగా ఉంటే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని వ్యవసాయశాఖ విశ్రాంత డైరెక్టర్ పాలడుగు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘానికి కుర్చీలు బహుకరించిన సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన సరళి, వ్యాయామ ప్రక్రియలు ఒకదానితో మరొకటి కలిసి ఉంటాయన్నారు. వ్యాయామ ప్రక్రియలు శరీరాన్ని, మనసును ,మెదడును సమతుల్యం చేస్తాయన్నారు. వయసు తారతమ్యత లేకుండా ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాలని అన్నారు. ఉద్యానవనంలో వాకర్స్ ఆరోగ్య పరిరక్షణకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘానికి కుర్చీలు అందజేస్తున్నట్లు సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, వీర్రాజు, కె.శ్రీరామరాజు, రామకృష్ణంరాజు, ఆర్. త్రిమూర్తులు, వై.కృష్ణ, ఎస్.శ్రీనగేష్, నాళం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# చూసిన కనులదే వైభోగం





**- ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు**

**ఆత్రేయపురం,మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహాగణపతి, భక్త ఆంజనేయ, జ్ఞాన సరస్వతి సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామివారి పదవ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ముందుగా పండితులు ఖండవల్లి సూర్యనారాయణ చార్యులు, సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కర్తలు పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు, రామాంజనేయ రాజు, సర్రాజు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి సంకల్పం, విశ్వక్సేన పూజ, పుణ్యా వచనం, మహాశాంతి హెూమం, పూర్ణాహుతి, చక్ర స్నానం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనంతరం భారీ అన్న సమారాధన, పల్లకి ఉత్సవం నిర్వహించారు. రాత్రి స్వామివారి పుష్పయాగం కార్యక్రమంతో ఉత్సవాలకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహిళల కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, జిల్లా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు తదితరులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు పర్యవేక్షించారు.

## జనసేన పార్టీ ఆవిర్భ దినోత్సవ పోస్టల్ ఆవిష్కరణ




కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ నగర అధ్యక్షులు తోట సుధీర్ ఆదేశాల మేరకు 21 డివిజన్ అధ్యక్షుడు మండపాక దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు చిక్కం సూరిబాబు మరియు 21వ డివిజన్ కమిటీ నాయకులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ స్థానిక అమ్మవారి గుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కాకినాడ సిటీ సమన్వయకర్త పీలా రామక్రిష్ణచే పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. నాయకులు అందరూ కలిసి ఇంటింటికి వెళ్లి ఓటేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు చెప్పి, వారిని 12వ ఆవిర్భావ సభకు రావాలని జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుగ్గన బాబ్జి, 20వ డివిజన్ అధ్యక్షులు బసవ నాగబాబు, వీర మహిళ దుర్గాశెట్టి, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

**- పాల్గొన్న భక్తులు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**- ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.

కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

# పేరుకే పెద్ద పోస్టాఫీసు

- నేటికీ అద్దె ఇళ్ల కోసం వెతుకులాట
- నిరుపయోగంగా కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలం
- సొంత భవనం లేక ఇబ్బందులు



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** పేరుకే అది పెద్ద పోస్టాఫీసు. గత ఏభై ఏళ్లుగా అద్దె భవనాల్లో నిర్వహణ. పట్టణ నడిబొడ్డులో కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలం ఉన్నా సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఆ దిశగా ప్రయత్నించకపోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఇదీ తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ప్రధాన తపాలా కార్యాలయం పరిస్థితి. ప్రస్తుతం కొనసాగిస్తున్న భవనం అగ్రిమెంట్ ఈ నెల 31 వ తేదీతో ముగియడం తో అధికారులు మరో భవనం కోసం వెతుకులాట మొదలు పెట్టారు. ప్రస్తుతం కొవ్వూరు పట్టణం లో పోస్ట్ఆఫీస్ కార్యాలయం నిర్వహించేందుకు అవసరమైన భవనం దొరకక పోవడం తో సంబధిత అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ నెలాఖరుకు ప్రస్తుత ఉంటున్న భవనం కాలీ చేయాల్సి ఉండగా మరో భవనం దొరకక పోవడంతో ఏమీ చేయాలో తోచని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు.

**–పోస్ట్ ఆఫీస్‌లో 15 వేల మంది ఖాతాదారులు**

కొవ్వూరు ప్రధాన పోస్టల్ కార్యాలయంలో సుమారు 15 వేల మంది ఖాతాదారులు సేవలు పొందుతున్నారు. సుమారు 18 మంది వరకు వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. ఈ పోస్టాఫీసు ద్వారా కొవ్వూరు పట్టణం తో సహా సుమారు 10 గ్రామాల ప్రజలు సేవలు పొందుతున్నారు. రిజిస్టర్, స్పీడ్, పార్సెల్, బిజినెస్ పోస్ట్ సర్వీసులు ఈ కార్యాలయం లో అందిస్తున్నారు. గతంలో టౌన్ సబ్ ఆఫీసులు మూడు ఉండగా ప్రస్తుతం ఒక టీఎస్ఓ మూసివేశారు. మరో రెండు టీస్ఓ లు శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లో నిర్వహిస్తున్నారు.

**–కోట్లాది రూపాయల విలువైన స్థలం ఉన్నా సొంత భవనం లేక ఇక్కట్లు**

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న సందంగా పట్టణం నడిబొడ్డున కోట్లాది రూపాయలు విలువ చేసే సుమారు 800 గజాల స్థలం పోస్టల్ శాఖకు ఉన్నా సొంత భవనం కొరవయ్యింది. అప్పట్లో ఈ స్థలాన్ని కొనుగోలు చేసిన ఓ పెద్ద అధికారి స్థలం కొనుగోలుకు ఎక్కువ ధర చెల్లించారన్న కారణం చూపుతో ఉన్నతాధికారులు భవన నిర్మాణానికి నిధులు మంజూరు కాకుండా అడ్డుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆడిట్ అభ్యంతరం రావడం తో నిధులు మంజూరైన, వేరే పనులకు తరలిపోయాయని చెబుతున్నారు. ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణం చేపట్టకపోవడంతో స్థలం చుట్టూ ఆక్రమణ పెరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతం ప్రధాన రోడ్డు లో ఉండడంతో ఇక్కడ పోస్టల్ కార్యాలయ భవనం తో పాటు, వాణిజ్య సముదాయం నిర్మిస్తే పోస్టల్ శాఖకు అదనపు ఆదాయం లభిస్తుందని పలువురు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాజమహేంద్రవరం ఎంపీ పురంధరేశ్వరి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కొవ్వూరు పోస్ట్ ఆఫీస్ కు అద్దె కష్టాలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆదివారం పెద్దాపురం పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుక ున్నారు. దీనిలో భాగంగా వారి కుమారునికి అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధ రైతుకు తీవ్ర గాయాలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి గ్రామ శివారున ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన ఐతిరెడ్డి అర్జున్(60) అనే వృద్ధ రైతుకు తీవ్ర గాయాలు అయ్యాయి. అర్జున్ కు చెందిన పాడి ఆవు చేను మకాల నుండి తప్పించు కుపోవడంతో వెతికేప్రయత్నములో రాజవొమ్మంగి గ్రామ శివారుదుసరపాము సమీపంలోఎన్ హెచ్516ఈ జాతీయ రహదారి వెంబడినడుచుకుంటూ రోడ్డు దాటే ప్రయత్నంలో వట్టిగడ్డ నుండి రాజవొమ్మంగి వైపు వస్తున్న కారు పాదచారుడు అర్జునుని డీ కొట్టింది.ఈ ప్రమాదంలో అర్జున్ ఎడమకాలు విరిగిపోయింది. బాధితున్ని 108లో రాజవొమ్మంగి పీహెచ్ సికి తరలించగా స్థానిక వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం రిఫరల్ చేసినట్లు బంధువులు తెలిపారు.

## సౌత్ ఇండియన్ కల్చరల్ ఫెస్టివల్‌లో అంబికా డాన్స్ అకాడమీ విద్యార్థుల ప్రదర్శన

- చక్కటి నృత్య ప్రదర్శనతో మెరిసిన ముక్కామల సిస్టర్స్



**పెరవలి, మేజర్ న్యూస్ :** మార్చి 6 వ తేదీ నుండి 9వ తేదీ వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన సౌత్ ఇండియన్ కల్చరల్ ఫెస్టివల్ లో తణుకు కు చెందిన అంబికా డాన్స్ అకాడమీ విద్యార్థినిలు పాల్గొని చక్కటి నృత్య ప్రదర్శనలు ఇచ్చి అనేక ప్రశంసలు పొందారు. ఈ అంబికా డాన్స్ అకాడమీ విద్యార్థులతో కలిసి దేశ రాజధాని న్యూ ఢిల్లీలో ప్రదర్శనలు ఇచ్చిన ముక్కామల గ్రామానికి చెందిన రమ్యశ్రీ, పూజిత అనే ఇరువురు అక్కచెల్లెళ్ళు మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ తాము చిన్నప్పటినుండి డాన్స్ అంటే మక్కువతో తణుకు కు చెందిన జవ్వాది అంబిక నెలకొల్పిన డాన్స్ అకాడమీలో తాము గత పది సంవత్సరాలుగా నృత్యం శిక్షణ పొందుతున్నామని తమను నాట్య కళాకారులుగా తీర్చిదిద్దిన తమ గురువులు దాసరి అంబిక, పంతం శిరీష లు తమ వెన్నంటి ప్రోత్సహించారని అందువల్లే తాము దేశంలోని అనేక ప్రాంతాలతో పాటు ఇతర దేశాలలో కూడా నృత్య ప్రదర్శనలు ఇవ్వగలుగుతున్నామని దీనికి తమ గురువులకు సదా కృతజ్ఞతగా ఉంటామని వారు అన్నారు. ముక్కామల గ్రామానికి చెందిన రమ్యశ్రీ, పూజిత లు దేశం నలుమూలల నాట్య ప్రదర్శనలు ఇస్తూ రాణించటం పట్ల గ్రామస్తులు వారిని అభినందించారు.

## ఖండవల్లి వద్ద జాతీయ రహదారిపై పిడిఎస్ బియ్యం స్వాధీనం



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామం వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారిపై మార్చి 9వ తేదీ తెల్లవారుజామున 3.00 గంటల ప్రాంతంలో పశ్చిమగోదావరి జిల్లా తూర్పు విప్పరు గ్రామము నుండి కోనసీమ జిల్లాకు చెందిన రావుల పాలెం గ్రామానికి ఏపీ 37 వై 7809 నంబరు గల ఐసర్ వ్యాను నందు అక్రమంగా రవాణా చేయబడుతున్న సుమారు పది టన్నుల రేషన్ బియ్యాన్ని తనిఖీలలో పట్టుకున్నాము అని పెరవలి పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ ఎస్ ఎస్ సుధీర్ రెడ్డి మేజర్ న్యూస్ కు తెలియజేశారు సదరు విషయంలో గుర్తించిన బియ్యాన్ని సీజ్ చేసి పౌరసరఫరాల చట్టం ప్రకారం 6ఏ కేసు నమోదు చేయడం జరిగినది మరియు తెలిపిన ఏపీ37 వై 7809 నంబరు గల ఐచర్ వాహనాన్ని పెరవలి పోలీస్ స్టేషన్ నందు స్వాధీనం చేసి క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. సదరు వాహనాన్ని నడుపుతున్న వ్యక్తిని తాడేపల్లిగూడానికి చెందిన వై చర్ల శివకిరణ్ తండ్రివెంకటేశ్వర్లుగా గుర్తించినట్లు ఆయన తెలియజేశారు.

## వైఆర్‌ఎల్‌లో స్త్రీల వైద్య ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భముగా స్త్రీల వైద్య ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు వైద్య రంగంలో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని గుర్తించి, ఆధీష్ హాస్పిటల ప్రముఖ వైద్యులు డా. సౌమ్య ఆధ్వర్యంలో వై ఆర్ ఎల్ కళాశాల సామర్లకోట ఆవరణలో శనివారం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీలలో సాధారణంగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, అవి తలెత్తే కారణాలు, నివారణ చర్యలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు, ముందస్తు వైద్య పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలపై డా. సౌమ్య వివరంగా తెలియజేశారు. సదస్సుకు విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది, మరియు ఇతర ఆసక్తిగల మహిళలు హాజరై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మహిళల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరముందని డా. సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా సౌమ్య తో పాటు కాలేజీ కరస్పాండెంట్ వై లక్ష్మి రాజ్యం ప్రిన్సిపాల్ వై లావణ్య మరియు కే కామేశ్వరి పి మాధవి లత మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మార్చి10 నుండి ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్. పున: ప్రారంభం

- కేతన్ గార్గ్ కమిషనరు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎన్నికల కోడ్ ఎత్తివేయడం జరిగినా దృష్ట్యా గతంలో నిర్వహించే విధానంలో ఇకపై ప్రతి సోమవారం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మూడవ అంతస్తులో సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అర్జీలను ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు స్వీకరించడం జరుగుతుందని కమిషనరు కేతన్ గార్గ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ఆర్ ఎమ్ సి అన్ని విభాగాధిపతులు తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు.